



EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

4PM
www.suryaa.com
శనివారం
22 ఫిబ్రవరి 2025
పేజీలు: 02



## డబుల్ ఎలివేటెడ్‌పై మెట్రో అధికారుల అభ్యంతరం

డబుల్ ఎలివేటెడ్ కారిడార్లపై మెట్రో అధికారులు అయిష్టత వ్యక్తం చేశారు. డబుల్ ఎలివేటెడ్, ప్రత్యామ్నాయ మార్గాలపై బేగంపేటలోని మెట్రోరైలు భవన్‌లో జీహెచ్ఎంసీ, హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోరైలు అధికారులు చర్చించారు. డబుల్ ఎలివేటెడ్ కారిడార్లలో మొదటి అంతస్తులో రహదారి, రెండో అంతస్తులో మెట్రో ట్రాక్‌లు ఉండడంతో స్టేషన్ల ఎత్తు 65 అడుగుల వరకు వెళుతుందని తెలిపారు. దీంతో నిర్వహణపరంగా సమస్యలు తలెత్తుతాయని అభ్యంతరం చెప్పారు.

## స్మోకింగ్ లవర్స్‌కి షాక్..

పొగ తాగే వారికి ప్రభుత్వం షాకివ్వడానికి రెడీ అయింది. త్వరలోనే సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పెంచనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీటిపై 28 శాతం జీఎస్టీ కాకుండా ఇతర ఛార్జీలు కూడా విధిస్తున్నారు. దీంతో మొత్తం పన్ను 53 శాతానికి చేరుకుంది. అయితే ఇప్పుడు తాజాగా సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులపై విధించే పరిహార సెస్సు ముగిసే సమయంలో జీఎస్టీని పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం.






## అడవిలోకి మరో ఐదు చీతాలు విడుదల

కునో జాతీయ పార్కులోని ఖేజురి అడవిలోకి ఐదు చీతాలను అధికారులు విడుదల చేశారు. నమీబియా నుంచి తీసుకువచ్చిన జ్వాలతో పాటు దానికి జన్మించిన నాలుగు కూనలను ఎన్‌క్లోజర్ల నుంచి అడవిలోకి విడుదల చేశారు. ఈ మేరకు అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అండ్ డైరెక్టర్ శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. దీంతో ఇప్పటివరకు 12 చీతాలను అడవిలోకి వదలగా.. ఇంకా 14 చీతాలు ఎన్‌క్లోజర్లలో ఉన్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## జ్ఞాపకశక్తిలో ఛాంపియన్‌గా రాజ్ కుమార్

ప్రపంచ జ్ఞాపకశక్తి లీగ్ ఛాంపియన్‌షిప్‌లో పుదుచ్చేరికి చెందిన రాజ్ కుమార్ విజేతగా నిలిచాడు. ఆన్‌లైన్‌లో జరిగిన ఈ పోటీల్లో కేవలం 13.50 సెకన్లలో 80 అంకెలను జ్ఞాపకం తెచ్చుకొని ఛాంపియన్‌గా అవతరించాడు. పోటీల్లో విజేతగా నిలువాలంటే యాదృచ్ఛికంగా తెరపై ప్రదర్శించిన 80 అంకెలను వీలైనంత త్వరగా గుర్తుకు తెచ్చుకొని వాటిని 100% కచ్చితత్వంతో రీకాల్ షీట్‌లో నమోదు చేయాలి. రాజ్‌కుమార్ ఈ లక్ష్యాన్ని రికార్డు వేగంతో పూర్తి చేయడంతో విజేతగా నిలిచాడు.



## 2 నిమిషాలకు మించి బాత్రూం వెళ్తే.. ఉద్యోగులకు పిచ్చెక్కిస్తున్న కంపెనీ రూల్

సాదారణంగా ఏ కంపెనీలోనైనా తినడానికి, టీ, స్నాక్స్ బ్రేకుల కోసం ఇంత సమయాన్ని మాత్రమే వాడాలంటూ నిబంధనలు పెడుతుంటారు. ఇదంతా మనకు తెలిసిందే. కానీ చైనాకు చెందిన ఓ కంపెనీ మాత్రం టాయిలెట్ల వాడకంపై కూడా నిబంధలు పెట్టింది. కేవలం 2 నిమిషాలు మాత్రమే బాత్రూంలు వాడాలని చెప్పింది. ఎక్కువ సమయాన్ని ఉపయోగిస్తే.. 1200 రూపాయల జరిమానా కట్టాల్సి ఉంటుందని కూడా వివరించింది.



## కొత్త గర్ల్‌ఫ్రెండ్‌తో శిఖర్ ధావన్

దుబాయ్: టీమిండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్(Shikhar Dhawan) పర్సనల్ లైఫ్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నాడు. ఇప్పుడు ఆ మాజీ క్రికెటర్ కొత్త గర్ల్‌ఫ్రెండ్‌తో చక్కర్లు కొడుతున్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా దుబాయ్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్ సమయంలో.. ప్రేక్షకుల గ్యాలరీతో కొత్త గర్ల్‌ఫ్రెండ్‌తో ధావన్ కనిపించాడు. తన పక్క చైర్‌లో కూర్చున్న ఆమె ఫోటో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నది. అయితే ఆమె వివరాలు ఏంటని నెట్ యూజర్లు తెగ సెర్చ్ చేస్తున్నారు. మూడేళ్ల క్రితం ఆస్ట్రేలియా మహిళకు విడాకులు ఇచ్చిన ధావన్ మళ్లీ పర్సనల్ లైఫ్‌లో బిజీ అయినట్లు నెటిజన్లు భావిస్తున్నారు.



## టీచర్‌గా మారిన మంచిర్యాల కలెక్టర్.. విద్యార్థులలో ఉత్సాహం నింపిన కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కాసేపు టీచర్‌గా మారారు. జిల్లాలోని కాసిపేట మండలం కోనూర్, తాటిగూడ గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్ స్థానిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. కాసిపేట: మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కాసేపు టీచర్‌గా మారారు. జిల్లాలోని కాసిపేట మండలం కోనూర్, తాటిగూడ గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్ స్థానిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులతో చదివించడంతో పాటు వారికి పలు అంశాలను బోధించారు. విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. ఉపాధ్యాయుల హాజరు పట్టిక పరిశీలించి సమయపాలన పాటించాలని టీచర్లను ఆదేశించారు. పాఠ్యాంశాల బోధనలో కార్యాచరణ ప్రకారంగా తరగతులు నిర్వహించాలని సూచించారు. కాగా, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరుగనున్న పదో తరగతి బోర్డ్ ఎగ్జామ్స్‌ను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.



# ఈడీ చర్యలపై స్పందించిన దర్శకుడు శంకర్

తమిళ దిగ్గజ దర్శకుడు శంకర్‌కి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. 2010లో శంకర్ దర్శకత్వంలో వచ్చి విడుదలైన రోబో(తమిళంలో ఎంథిరన్) సినిమా కాపీ రైట్ విషయంలో మానీలాండరింగ్ కింద శంకర్‌కి చెందిన రూ.10 కోట్లకు పైగా విలువైన మూడు స్థిరాస్తులను ఈడీ జప్తు చేసింది. అయితే ఈడీ తీసుకున్న చర్యలపై శంకర్ తాజాగా స్పందించాడు. చెన్నై జోనల్ కార్యాలయం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీసుకున్న ఒక చర్యను ప్రజల దృష్టికి తీసుకురావాలని కోరుకుంటున్నాను. నా ఎంథిరన్ (రోబో) సినిమాకు సంబంధించి నిరాధారమైన కాపీరైట్ ఆరోపణలను చూపించి నాకు సంబంధించిన మూడు స్థిరాస్తులను తాత్కాలికంగా జప్తు చేశారు. ఈ జప్తు గురించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం రాలేదు. అలాగే ఈ చర్యల వలన చట్టపరమైన వాస్తవాలను తప్పుగా అర్థం చేసుకోవడమే కాకుండా, చట్టపరమైన ప్రక్రియను స్పష్టంగా దుర్వినియోగం చేయడాన్ని సూచిస్తుంది. ఎంథిరన్ సినిమాకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు క్షుణ్ణంగా విచారణ జరిపి తీర్పునిచ్చిన విషయాన్ని హైలైట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోర్టు ఇరువైపుల నుంచి సాక్ష్యాలు మరియు వాదనలను జాగ్రత్తగా పరిశీలించి, ఎంతిరన్ కథకు నిజమైన కాపీరైట్ హోల్డర్‌గా గుర్తించాలని కోరిన ఆరూర్ తమిళ్ నాదన్ దాఖలు చేసిన దావాను కొట్టివేసింది అని గుర్తు చేస్తున్నాను. అలాగే ఈ కేసుపై ఇప్పటికే న్యాయస్థానం బాధ్యతాయుతమైన తీర్పును ఇచ్చినప్పటికి దానిని పట్టించుకోకుండా ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (FTII) ఇచ్చిన నివేదిక ఆధారంగా తన ఆస్తులను ఈడీ జప్తు చేసిందని శంకర్ తెలిపారు. కాపీరైట్ ఉల్లంఘన జరగలేదని కోర్టు స్పష్టంగా చెప్పినప్పటికీ.. ఈడీ యొక్క చర్యలు నన్ను ఎంతగానో బాధించాయి అంటూ శంకర్ వెల్లడించాడు.

అసలు ఏం జరిగిందంటే.

తమిళనాడుకి చెందిన అరూర్ తమిళనాథన్ అనే వ్యక్తి తన జిగుబా పుస్తకంలోని కథను కాపీ కొట్టి శంకర్ రోబో తెరకెక్కించినట్లు 2011లో ఎగ్మోర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. 1957 కాపీరైట్ యాక్ట్ ఉల్లంఘించిన నేపథ్యంలో శంకర్‌పై చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో తమిళనాథన్ పేర్కొన్నాడు. అయితే ఈ పిటిషన్‌పై ఎగ్మోర్ కోర్ట్ తాజాగా విచారణ చేపట్టింది. ఈ కేసు విషయంలోనే ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇండియా -FTII నివేదిక కూడా శంకర్ వ్యతిరేకంగా రావడంతో పాటు జిగుబా కథ రోబో సినిమాకి దగ్గర పోలికలున్నాయని తెలిపింది. దీంతో శంకర్ కాపీరైట్‌లోని సెక్షన్ 63ను ఉల్లంఘించినట్టు ఈడీ స్పష్టం చేసింది. అలాగే రోబో సినిమాకు పారితోషకంగా 11.5 కోట్ల రూపాయలను శంకర్ అందుకున్నట్లు ఈడీ గుర్తించింది. ఈ నేపథ్యంలోనే మనీలాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం ఫిబ్రవరి 17న ఆస్తులను జప్తు చేసినట్లు ఈడీ వెల్లడించింది.



## నల్గొండలో బర్డ్ ఫ్లూతో 7 వేల కోళ్లు మృతి

నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం చెరుకుపల్లిలో బర్డ్ ఫ్లూ కలకలం. గ్రామ శివారులోని ఓ పౌల్ట్రీ ఫామ్ లో 7000 కోళ్లు మృతి. మొత్తం 13 వేల కోళ్లను కొనుగోలు చేయగా అందులో 7000 కోళ్లు మరణించాయని దీంతో 4 లక్షల వరకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసిన యజమాని.చెరుకుపల్లి గ్రామంలోని పౌల్ట్రీ ఫారంలో గత కొన్ని రోజులుగా కోళ్లు అనారోగ్యానికి గురవుతుండగా, ఈ సమస్య మరింత తీవ్రమై సుమారు 7,000 కోళ్లు ఆకస్మికంగా మరణించాయి. ఈ ఘటనతో గ్రామస్తుల మధ్య భయాందోళనలు వ్యక్తమయ్యాయి. బర్డ్ ఫ్లూ సోకినట్టుగా అనుమానం వ్యక్తమవుతున్న నేపథ్యంలో, రైతులు తక్షణమే స్పందించి, చనిపోయిన కోళ్లను జేసీబీ సహాయంతో పూడ్చిపెట్టారు.కోళ్లు అనారోగ్యానికి గురవుతున్న విషయాన్ని గమనించిన వెంటనే రైతులు హైదరాబాద్ నుంచి నిపుణులైన వెటర్నరీ డాక్టర్లను రప్పించారు. అయితే, పలు మార్లు వైద్యం అందించినప్పటికీ ఎటువంటి ఫలితం కనిపించలేదు. రైతులు తమ కోళ్లను రక్షించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ, అనారోగ్యం మరింత తీవ్రమై కోళ్ల మరణాన్ని తలపెట్టింది.

## గంగూలీ బయోపిక్‌లో రాజ్ కుమార్ రావు

టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ జీవిత చరిత్ర ఆధారంగా ఓ సినిమా రాబోతుందని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీలో దాదా పాత్రలో ప్రముఖ బాలీవుడ్ నటుడు రాజ్ కుమార్ రావు నటించబోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఇదే విషయంపై గంగూలీ స్పందించాడు. "నేను విన్నంతవరకు నా బయోపిక్‌లో బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావు నటించబోతున్నాడు. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది. అలాగే ఇది ప్రకటించిన అనంతరం తెరపైకి రావడానికి కనీసం సంవత్సరం కంటే ఎక్కువ సమయం పడుతుందంటూ" గంగూలీ చెప్పుకోచ్చాడు. మరోవైపు ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి రాజ్ కుమార్ రావుని సంప్రదించగా.. అతడు ఓకే చెప్పినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని లవ్ ఫిల్మ్స్ తెరకెక్కించనుండగా.. విక్రమాదిత్య మొత్వానీ దర్శకత్వం వహించనున్నాడు. మరోవైపు ఇప్పటికే పారిశ్రామిక వేత్త శ్రీకాంత్ బయోపిక్‌లో నటించిన రాజ్ కుమార్ రావు దాదా బయోపిక్‌లో నటిస్తే ఎలా ఉంటాడో అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. గంగూలీ క్రికెట్ కెరీర్ విషయానికి వస్తే.. భారత్ తరపున అతడు 113 టెస్టులు మరియు 311 వన్డేలు ఆడాడు. లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ అయిన గంగూలీ అంతర్జాతీయ కెరీర్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి 18,575 పరుగులు చేశాడు. 2008లో క్రికెట్ నుంచి రిటైర్ అయిన అనంతరం బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా.. తరువాత భారత క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించాడు



నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4 PM

# హను మాన్ హీరో పాన్ వరల్డ్ సినిమాకి కొత్త డేట్!

మన టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోస్ లో యువ నటుడు మన తెలుగు సినిమా మొట్ట మొదటి సూపర్ హీరో హను మాన్ తేజ సజ్జ కూడా ఒకరు. మరి తేజ సజ్జ హీరోగా చేస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో మాస్ మహారాజ రవితేజతో "ఈగల్" అనే సాలిడ్ యాక్షన్ సినిమా తీసిన యంగ్ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేనితో చేస్తున్న వరల్డ్ క్లాస్ చిత్రమే "మిరాయ్".
మరి మొదటి నుంచి మంచి బజ్ ని సొంతం చేసుకున్న ఈ చిత్రాన్ని మేకర్స్ ఈ ఏడాది ఏప్రిల్ కి లాక్ చేసిన సంగతి తెలిసిందే. కానీ ఇపుడు ఇక్కడ నుంచి సినిమా వాయిదా వేసి కొత్త డేట్ ని మేకర్స్ అందించారు. ఈ ఆగస్ట్ 1న సినిమా పాన్ వరల్డ్ భాషల్లోనే గ్రాండ్ గా రిలీజ్ కి తీసుకొస్తున్నట్టుగా ఇపుడు సాలిడ్ పోస్టర్ తో కన్ఫర్మ్ చేశారు.
మరి ఈ సాలిడ్ ప్రాజెక్ట్ ఎలాంటి ట్రీట్ ఇస్తుందో తెలియాలి అంటే అప్పుడు వరకు ఆగాల్సిందే. ఇక ఈ చిత్రంలో మంచు మనోజ్ నెగిటివ్ రోల్ లో నటిస్తుండగా హను మాన్ సంగీత దర్శకుడు గౌర హరీష్ నే ఈ చిత్రానికి కూడా సంగీతం అందిస్తున్నాడు. అలాగే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్నారు.




# స్కూల్ బిల్డింగ్ పై నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

8వ తరగతి చదువుతున్న విద్యార్థి స్కూల్ బిల్డింగ్ పై నుంచి దూకి సూసైడ్ చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బోడుప్పల్ ద్వారకా నగర్ కు చెందిన ధర్మారెడ్డి, సంగీత దంపతుల రెండవ కుమారుడు సంగారెడ్డి ఉప్పల్ న్యూ భారత్ నగర్ లోని సాగర్ గ్రామర్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం క్లాస్ రూమ్ లో పీటీ ఆంజనేయులు వచ్చి ఇష్టం ఉన్నట్టు మందలించి కొట్టడంతో మనస్థాపానికి గురయ్యాడు విద్యార్థి. క్లాస్ టీచర్ కి వాష్ రూమ్ కి వెళ్లి వస్తానని చెప్పి నాలుగు అంతస్తుల బిల్డింగ్ పై నుంచి దూకి సూసైడ్ చేసుకున్నాడు. వెంటనే స్కూల్ కరస్పాండెంట్ దగ్గర్లో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లాడు. వైద్యులు పరీక్షించి అప్పటికే విద్యార్థి మృతి చెందాడని నిర్ధారించారు. మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు స్కూలుకు చేరుకున్నారు. స్కూల్ యాజమాన్యం విద్యార్థులను ఇంటికి పంపిస్తున్నారు. విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు స్కూలు విద్యార్థులు ఆందోళనకు దిగారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.





# బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతపై మంత్రి పొన్నం కీలక వ్యాఖ్యలు

బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం అయిందని కామెంట్ చేశారు. మార్చి మొదటి వారంలో అసెంబ్లీ లో చట్టం చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలను కలుపుకుని ఢిల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లు ను ఆమోదింపజేసుకుంటామని అన్నారు. రాష్ట ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే లో కేవలం 3.1 శాతం మంది మాత్రమే సర్వేలో పాల్గొనలేదని అన్నారు. రెండో విడత కులగణన లో సర్వేలో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సర్వే విషయంలో ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు కూడా కులగణన సర్వేలో పాల్గొనాలని సూచించారు. రాష్ట్రంలో కులగణన చేపట్టి తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచిందని అన్నారు. తమిళనాడు తరహా షెడ్యూల్-9 పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరబోతున్నామని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, తెలంగాణలో బీజేపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకత్వం కూడా బీసీ రిజర్వేషన్ బిల్లుకు సహకరిస్తారని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. తెలంగాణ జనాభా లెక్కల్లో ఉండొద్దని కోరుకునే వారిని తాను సర్వేలో పాల్గొనాలంటూ బ్రతిమిలాడబోమని.. వారి అభిప్రాయాలు, ఆలోచనలు ఏంటో తనకు తెలియదని అన్నారు.

# చరిత్ర సృష్టించిన కేరళ.. తొలిసారి రంజీ ఫైనల్లోకి !

రంజీ ట్రోఫీ ఫైనల్లోకి కేరళ ఎంట్రీ దాదాపు కన్ఫర్మ్ అయ్యింది. గుజరాత్‌తో జరిగిన తొలి సెమీస్‌లో కేరళకు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆధిక్యం లభించింది. దీంతో ఆ జట్టు ఫైనల్లోకి ప్రవేశించే మార్గం ఈజీ అయ్యింది. ప్రస్తుతం అయిదో రోజు కేరళ రెండో ఇన్నింగ్స్ ఆడుతోంది. అహ్మదాబాద్: దేశవాళీ క్రికెట్ రంజీ ట్రోఫీఫైనల్లోకి కేరళ దాదాపు ప్రవేశించింది. తొలి సెమీస్ మ్యాచ్‌లో ఇవాళ అయిదో రోజు ఆ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో రెండు పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. దీంతో దాదాపు ఫైనల్లో అడుగుపెట్టే అవకాశాన్ని కేరళ కన్ఫర్మ్ చేసుకున్నది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేరళ 457 రన్స్ చేయగా, గుజరాత్ జట్టు 455 రన్స్‌కు ఆలౌటైంది అయితే ఇవాళ అయిదో రోజు మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. చివరి రోజు కేరళ ఆధిక్యాన్ని దాటేందుకు గుజరాత్ మరో 28 పరుగలు చేయాల్సి ఉంది. గుజరాత్ వద్ద కేవలం మూడు వికెట్లు ఉన్నాయి. అయితే కేరళ స్పిన్నర్ ఆదిత్య సార్వతే.. మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో గుజరాత్ ఆధిక్యాన్ని సాధిస్తుందనుకున్న సమయంలో.. కేరళ స్పిన్నర్ ఆదిత్య ఆ జట్టుకు చెక్ పెట్టేశాడు. చివరి మూడు వికెట్లను అతనే తీసుకున్నాడు. కేవలం రెండు పరుగుల తేడాతో ఆధిక్యాన్ని కోల్పోయింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కేరళ ఇప్పటికే 34 రన్స్ ఆధిక్యాన్ని సాధించింది. మ్యాచ్ డ్రా అయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో.. ఫస్ట్ ఇన్నింగ్స్ లీడ్ ఆధారంగా కేరళ ఫైనల్ ఎంట్రీ ఖరారైనట్లే.
రంజీ ట్రోఫీలో 68 ఏళ్ల తర్వాత కేరళ జట్టు తొలిసారి ఫైనల్లోకి




ప్రవేశించింది. చాలా నాటకీయమైన రీతిలో ఫైనల్ ఎంట్రీ దక్కింది. క్వార్టర్స్ మ్యాచ్‌లో కూడా ఒక్క పరుగు లీడ్‌తో సెమీస్‌కు కేరళ ఎంటర్ అయ్యింది. జమ్మూకశ్మీర్‌తో జరిగిన మ్యాచ్‌లో.. కేరళ జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌లో ఒక్క పరుగు ఆధిక్యాన్ని సాధించింది. అయితే మ్యాచ్ డ్రా కావడంతో.. ఫస్ట్ ఇన్నింగ్స్ లీడ్ ఆధారంగా ఆ జట్టు సెమీస్‌లోకి ఎంటర్ అయ్యింది. విదర్భతో జరుగుతున్న రెండో సెమీస్ మ్యాచ్‌లో.. ముంబై రెండో ఇన్నింగ్స్‌లో 407 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగింది. అయితే ఇవాళ అయిదో రోజు కడపటి వార్తలు అందేసరికి ఆ జట్టు ఆరు వికెట్ల నష్టానికి 208 రన్స్ చేసింది. మరో 50 ఓవర్లలో ముంబై 198 రన్స్ చేయాల్సి ఉంది. ఒకవేళ మ్యాచ్ ఓడితే.. ముంబై ఫైనల్ ఆశలు గల్లంతు అయినట్లే.

# మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు నోటిఫికేషన్ రిలీజ్

దిశ,వెబ్‌డెస్క్: పదో తరగతి ప్రవేశాల కోసం అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల విద్య డైరెక్టర్ విజయ్ రామరాజు ఓ ప్రకటనలో కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 164 మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఈనెల(ఫిబ్రవరి) 24 నుంచి మార్చి 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఏప్రిల్ 20న ఐదో తరగతి స్థాయిలో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఈ పరీక్షకు హాజరుకావడానికి ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే.. ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో 3,4,5 క్లాసులను తిరిగి విలీనం చేయడం పై ఎన్నికల కోడ్ తర్వాత విద్యాశాఖనిర్ణయం తీసుకోనుంది.

# ఆ సినిమా చేయకూడదు అనుకుంటూనే చేసింది

విజయ్ దేవరకొండ లైగర్ మూవీ ఎలాంటి అంచనాలను తలక్రిందులు చేసిందో అందరికీ తెలిసిందే. ఈ మూవీ డిజాస్టర్ అయినదానికంటే ఎక్కువగా సోషల్ మీడియాలో నెటిజన్లకు ట్రోల్ మెటీరియల్‌గా మారింది. అయితే, ఇపుడు లైగర్ రిలీజైన మూడు సంవత్సరాల తర్వాత మరోసారి చర్చకు వచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఈ సినిమాతో బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఇందులో గ్లామర్ డోస్ పెంచినప్పటికీ పెద్దగా గుర్తింపు దక్కలేదు. దీంతో అనన్యకు ఇదే తెలుగు చివరి మూవీగా నిలిచింది. అయితే, లేటెస్ట్ గా అనన్య పాండే తండ్రి నటుడు చుంకీ పాండే ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన డాటర్ అనన్య పాండే ముందుగానే సినిమాలో నటించడానికి 'అసౌకర్యంగా' ఫీల్ అయిందని తెలిపాడు. చుంకీ పాండే మాటల్లోనే.. లైగర్ మూవీలో అనన్యకు ఛాన్స్ వచ్చినప్పుడు తను ఎంతో అసౌకర్యంగా ఫీలైంది. ఒకరకంగా తెలియని గందరగోళానికి గురైంది. అయితే, ఈ సినిమాలో హీరోయిన్ పాత్రకు ఏ మాత్రం సెట్ కానని, చిన్న పిల్లలా కనిపిస్తానని తను అనుకుంది. దాంతో నా వద్దకు వచ్చింది. "నాన్నా.. ఈ సినిమాకు నేను సెట్ కాననిపిస్తుంది. ఏం చేయమంటావు?"అని అడిగిందని చెప్పాడు. ఆ తర్వాత అనన్యకు నచ్చచెప్పి తానే సినిమాలో నటించేందుకు ఒప్పించినట్లు తెలిపాడు."అలా ఏమీ కాదని.. అదొక బిగ్ ప్రాజెక్ట్ కనుక సక్సెస్ అయితే పేరు వస్తుందని చెప్పి ఆమెను ఒప్పించాను. అయితే, మూవీ రిలీజ్ అయ్యాక వచ్చిన రెస్పాన్స్ చూసి.. తన డాటర్ చెప్పింది.

